# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 544 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 09 ఏప్రిల్ 2025

DIGITAL EDITION




## సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి అహ్మదాబాద్‌లోని సబర్మతీ ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను సిఎం అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమంలో గాంధీ వాడిన చరఖాను తిప్పి దానిని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. కాగా, గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే రెండు రోజుల ఏఐసిసి ప్రత్యేక కార్యక్రమాలు, సీడబ్ల్యూసీ సమావేశాల కోసం సిఎం రేవంత్ రెడ్డి గుజరాత్ వెళ్లారు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు.

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు సవాల్

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరూ కలిసే తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.పలు కేసుల్లో కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతుందే రేవంత్ రెడ్డి అని అన్నారు. వారిద్దరూ మంచి దోస్తులని, అందుకే చెన్నై డీలిమిటేషన్ మీటింగ్‌కు కలిసే వెళ్లారని చెప్పుకొచ్చారు. త్వరలో డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో జరగబోయే మీటింగ్‌ను సైతం ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు.అలాగే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో పార్లమెంట్‌లో ఓటు వేయించారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మజ్లిస్ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించలేదని ఆరోపణలు గుప్పించారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మాత్రం మారలేదని ఆగ్రహించారు. ఇద్దరూ ఏకమై బీజేపీని దెబ్బతీసేందుకు కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు.



## కేదార్ నాథ్ కు హెలికాప్టర్ బుకింగ్స్ ఓపెన్

ప్రజా గొంతుక డెస్క్ చార్ ధామ్ యాత్రలో భాగంగా కేదార్ నాథ్ క్షేత్రాన్ని ఏటా లక్షలాది మంది భక్తులు సందర్శిస్తుంటారు. అయితే.. కేదార్ నాథ్ వెళ్లేందుకు గౌరీ కుండ్ వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత అక్కడి నుంచి మరో 18 కి.మీ.. హిమాలయాల్లో 3,553 మీటర్ల ఎత్తున ఉన్న ఈ ప్రాంతానికి చేరుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. దీంతో వృద్ధులు, చిన్న పిల్లలు, ఆరోగ్యం సహకరించనివారు ఈ యాత్రలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. అలాంటి వారి కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం 2023లో హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించింది. ఈ సేవలు అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి చాలా మంది వినియోగించుకుంటున్నారు.ఏప్రిల్ 8 మధ్యాహ్నం 12 నుంచి బుకింగ్స్ ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. హెలిప్యాడ్.. కేదార్ నాథ్ ఆలయం నుంచి కేవలం 23 కి.మీ దూరంలోనే ఉండగా.. ఇక్కడి నుంచి 12 నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోవచ్చు

## మరో మహమ్మారి తప్పదు

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచాన్ని మరో మహమ్మారి కబళించే అవకాశం ఉందని...అందరూ దానికి సంసిద్ధంగా ఉండాలని అంటున్నారు డబ్ల్యూహెచ్ వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్.అయితే ఈసారి సైన్స్ ప్రయోగాల వల్లనో ఇంక దేని వల్లనే ఈ ముప్పు రాదని..అంటు వ్యాధులే విజృంభిస్తాయని ఆయన చెబుతున్నారు. ఎప్పుడనేది కచ్చితంగా చెప్పలేనప్పటికీ దానికి రెడీగా ఉండాలని ప్రపంచానికి టెడ్రోస్ పిలుపునిచ్చారు. డబ్ల్యూహెచ్వో పాండమిక్ అగ్రిమెంట్పై జెనీవాలో నిర్వహించిన 13వ పునఃప్రారంభ సమావేశాల్లో ప్రారంభోపన్యాసం చేసిన టెడ్రోస్ కోవిడ్ మహమ్మారిని గుర్తు చేశారు. అప్పుడే పై వ్యాఖ్యలను కూడా చేశారు. ఇప్పుడు మరో మహమ్మారి 20ఏళ్ళ లోపు లేదా అంత కంటే ముందే...ఇంకా చెప్పాలంటే రేపు కూడా మొదలవ్వొచ్చని అన్నారు. ఏది ఏమైనా కచ్చితంగా వచ్చే తీరుతుందని బల్లగుద్ది మరీ చెప్పారు టెడ్రోస్.




## 2 వేల ఎకరాలు ఉంటే.. మనిషికి 20 ఎకరాలు ఇస్తా

ప్రజా గొంతుక డెస్క్ పేరుమీద 2వేల ఎకరాలు ఉంటే వరంగల్ జిల్లాలో ఉన్న మీడియా మిత్రులందరికీ మనిషికి 20 ఎకరాలు రాసిస్తా అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు కడియం శ్రీహరి.ఎకో టూరిజంగా దేవునూర్ గుట్ట భూములు%ౌ% అటవీ భూముల సంరక్షణకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. దేవునూర్ గుట్టల్లో ఉన్న భూములను ఎకో టూరిజంగా డెవలప్ చేస్తామన్నారు.వరంగల్ జిల్లాలో నేనే టాల్ లీడర్ అన్నారు కడియం శ్రీహరి. 14 ఏళ్లు మంత్రిగా పనిచేశా. 4 సార్లు ఎమ్మెల్యే , ఒకసారి ఎంపీ, ఒకసారి ఎమ్మెల్సీగా పని చేశా. వరంగల్ జిల్లాలో నేనే టాల్ లీడర్‌ను అని వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను తిప్పికొట్టిన కడియం శ్రీహరి%ౌ% నేను అటవీ భూములను ఆక్రమించుకున్నట్లు నాపై తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఒకవైపు రైతుల పట్టా భూములు, అటవీ భూములను రక్షించాలని నేను ప్రయత్నిస్తుంటే నాపైనే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.



## అధికారంపైనే బీజేపీకి మక్కువ

ప్రజా గొంతుక డెస్క్ ఈ దేశ అభివృద్ధి కన్నా.. అధికారంపైనే బీజేపీ మక్కువ చూపుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బీజేపీకి ప్రభుత్వం కార్పొరేట్ పింఛం కోసం కార్నిక్యాప్టలిమ్స్ కి ప్రాధాన్యత ఇస్తూ, సమాజాన్ని విడదీసే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు.ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉపయోగ అభివృద్ధికి, అభివ్యక్తి స్వేచ్ఛకు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన ప్రజాస్వామ్యానికి అంకితమై ఉందని ఆయన స్పష్టం చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మండల కేంద్రంలోని కస్తాల గ్రామంలో రైతు వేదిక నందు పి.పి.సి కస్తాల ( దొడ్డు రకం) కొనుగోలు కేంద్రాలను కోడి సూక్ష్మ వెంకన్న గార్లతో ప్రారంభోత్సవం చేయనైనది . కస్తాల రైతులకు తెలియజేయునది ఏమనగా రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ ౧-%ూ%కు2302/%దీ% గ్రేడ్ కు2300/రూపాయలు పొందాలని రైతులు తమ వొడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు ప్రభుత్వం తెలిపిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధరపొందగలరు, రైతులు వడ్లను కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, భూమి పాసుపుస్తకాలు ఒకే రైతువి కేంద్రంలో సమర్పించగలరు. తేమ 17./. లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు కోడి సుష్మ వెంకన్న సూచించారు. అలాగే రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలని రైతులు తమ పంటనమోదు వరి అని ఉన్నదో లేదో తమ (ఏఈఓ) గారి దగ్గర సరి చేసుకోగలరు. కార్యక్రమంలో మనిటరింగ్ ఆఫీసర్ జ్యోతిర్మయి ,ఎంపీడీవో బండారు యాదగిరి ,డి.టి .నిర్మల,( ఏవో )చంద్రిక, (ఏఈవో) భార్గవి ,సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం, ఎం. దశరథ , గంసీరాం, సంఘసెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి ,పి .పి .సి ఇన్చార్జి భూతరాజు ఫణింద్ర కుమార్ ,మాజీ ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచి ఉరు గుండ్ల వెంకన్న ,రామకృష్ణ ,పందిరి రాధా, సాగర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతునికుటుంబానికి 30 వేల రూపాయలుఆర్ధికసహాయంఅందజేత:

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులు ఇటీవల ప్రమాద శాత్తు వ్యవసాయ బావి దగ్గర విద్యుత్ షాక్ కొట్టి భీమనపల్లి సైదులు మరణించారు .మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుగట్ల సంపత్ ,గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగనాదం కలిసి ఆ కుటుంబాని పరామర్శించి సైదులు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని భీమనపల్లి సైదులు కుమారుడైన చింటుకు,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, గట్టుపల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగనాదం కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి సైదులు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని భీమనపల్లి సైదులు కుమారుడైన చింటూకు కంచుకట్ల సంపత్ 20వేల రూపాయలు ,గట్టుపల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామనిజగనాదం 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతంపేట మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్ ,నడ్డి శంకర్ ,నామాపురం మాజీ సర్పంచ్ జీవనపల్లి రాములు, అంతంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య ,శ్రీను ,జి యాదయ్య ,శంకర్ నాయక్ , వెంకట మారయ్య, జి వెంకటరమణ, విజేందర్ ,సుధాకర్ ,నరేష్ ,యాదయ్య ,ఏ .శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ తిమ్మప్ప స్వామి ఆలయంలో

## ప్రత్యేక పూజలు నిర్వహించిన న్యాయమూర్తి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళవారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం శేష వస్త్రాన్ని బహుకరించి, దేవాలయ విశేషాలను వివరిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

-నాగర్ దొడ్డి వెంకటరాములు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతుక ):



గద్వాల్ జిల్లా మల్దకల్ మండలానికి చెందిన నాగర్ దొడ్డి వెంకటరాములు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ...అంతర్జాతీయ మార్కెట్లో ముడి చెమురు ధరలు పెరగకుండానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను పెంచడం దారుణం గత ఎలక్షన్లలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రజలపై రెండు భారం మోపడం కార్పొరేట్ సంస్థలకు లాభం జరిగే విధానాలని పాటించడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటైందని కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల లబ్ధి కోసమే పనిచేస్తున్నదని సామాన్య ప్రజల నడ్డి విరిసే పనులను చేపడుతున్నదని వెంటనే పెంచిన ధరలను విరమించుకోవాలని కోరుతున్నామని పెట్రోలు డీజిల్ పై లీటర్ కు రెండు రూపాయలు గ్యాస్ పై 50 రూపాయలు మోపడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ధరలు పెంచుతూ మరోవైపు ఇది ప్రజలపై భారం కాదని మాట్లాడడం ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు, ద్రవ్యోల్బణం తగ్గిస్తామని తగ్గించలేదు, రాను రాను భారతదేశంలో ప్రజలపై పెను భారం మోపే పన్నులను విధించడం ఏ దేశంలో లేని విధంగా జీఎస్టీ పెంచి కేంద్ర ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో రాష్ట్రాలకు రావలసిన వాటాను అందించకుండా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వేలాది కోట్ల రూపాయలు చెల్లించకుండా కక్ష పూరిత విధానాలను గత పది సంవత్సరాలుగా పాటిస్తున్నదని నేటికీ అవే విధానాల్ని కొనసాగిస్తూ తిరిగి ప్రజలపై ధరల భారం పెంచడం శోచనీయమని పిరమించుకోకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.



# .-భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన...

-గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతు):

గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం ఈర్లబండ గ్రామ ఉప సర్పంచ్ తండ్రి నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,మాజీ సర్పంచ్ హనుమంతు,వెంకటేష్ నాయుడు,గోపాల్ రెడ్డి,నరసింహులు,శ్రీరాములు,గోవిందు,నరసింహులు,రంగస్వామి,చిన్న హనుమంతు,మరియు తదితరులు ఉన్నారు.



# మునుగోడును సస్యశ్యామలం చేయడానికి ముందుచూపు ప్రణాళికలు


ఉరుమడ్ల గ్రామం నుండి కిష్టాపురం వరకు11.5 కిలోమీటర్ల మేర బ్రాహ్మణ వెల్లంల లెఫ్ట్ మెయిన్ కెనాల్ విస్తరణ మునుగోడు మండలం లో కృష్ణా నీటితో 25 వేల ఎకరాల ఆయకట్టును పెంచే దిశగా ప్రణాళికలు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఇంజనీర్లతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని భూములను సస్యశ్యామలం చేసే దిశ గా అడుగులు ముందుకు పడుతున్నాయి.ప్రస్తుతం ఉరుమడ్ల గ్రామం వరకే ఉన్న బ్రాహ్మణ వెల్లంల లెఫ్ట్ మెయిన్ కెనాల్ ను కిష్టాపురం గ్రామం వరకు 11.5 కిలోమీటర్ల మేర విస్తరించి వీలైనంత ఆయకట్టుకు నీటిని అందించే విధంగా ప్రపోజల్సు రెడీ చేసి పనులు మొదలుపెట్టాలన్నారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారుభవిష్యత్తులో అవసరం అయితే కిష్టాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చుకొని అక్కడినుండి ఎగువ ప్రాంతానికి లిఫ్ట్ ల ద్వార నీరందించాలన్నారు. కిష్టాపురం వరకు వచ్చే మెయిన్ కెనాల్ తో పాటు కిష్టాపురం తర్వాత ఎంతవరకు వెసులుబాటు ఉంటే అంతవరకు డిస్ట్రిబ్యూషన్ కాలువలు తవ్వడానికి కావలసిన సర్వే, భూసేకరణ పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు.బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులో సరిపడా నీరు ఉండేలా పానగల్లు ఉదయ సముద్రం నుండి నీటిని తీసుకొని వచ్చే వానకాలం పంటలకు రెడీగా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఎస్ఎల్బీసి టన్నెల్ పనులు పూర్తయిన తర్వాత కృష్ణా నీటిని సమృద్ధిగా వాడుకోవడానికి పానగల్లు ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కెపాసిటీ పెంచుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలం లో ఆయకట్టును సాధ్యమైనంతవరకు పెంచే విధంగా పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ విటలేశ్వర్, ఏ ఈ ఈ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచెయ్యాలి.

గుగులోతు నాగేశ్వరావు పిలుపు...ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని ఈరోజు పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు పాల్గొన్నారు. కార్యకర్తలకు ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలి అని సూచన చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,జిల్లా మన్కి బాద్ కన్వీనర్ మార్సకట్ల స్వర్ణకర్, పాపట్ల రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ మహిళా మోర్చా నాయకురాలు బెల్లకొండ సంగీత యువమోర్చ నాయకులు రవీంద్ర,మాధవ సాయి,ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# ఎరుగండ్లపల్లిగ్రామంలోరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):





మర్రిగూడ మండలం ఎర్రగాండ్లపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శనం చేసుకుని రథోత్సవంలో పాల్గొనడం జరిగింది .రాబోయే రోజుల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మరింత అద్భుతంగా శ్రీ లక్ష్మీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం మనీ మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, శివన్నగూడ నీలకంఠ లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోల్ గిరి ఒక ప్రకటనలో తెలిపారు.రామలింగేశ్వర స్వామి ఆలయం చాలా చూడ చక్కగా ఆనందంగా ,వర్షాకాలంలో పకృతి అందాలతో ఉందని దేవుడి ఆశీస్సులు ప్రజల అభిమానులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా సంక్షేమ పాలనను అందించాలని ప్రజల గుండెల్లో ప్రభుత్వాన్ని నిలబెడతాం అని స్వామివారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాపోల్ గిరి, ప్రధాన ఆలయ అర్చకులు మంచన హరిబాబు దేవస్థాన సభ్యులు ,మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ,చాపల రవి ,గ్రామ శాఖ అధ్యక్షులు గ్యార వెంకటేష్, రామిడి సంతోష్ , వివిధ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీసీ జేఏసీ నాయకుల రిలే దీక్షలు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42% రిజర్వేషన్ 9 షెడ్యూల్లో చేర్చాలి. బీసీ ఉద్యమకారుడు బత్తుల సిద్దేశ్వర్ చేస్తున్న ఆమరణ నిరాదీక్షకు మద్దతుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ పార్కులో, మద్దతు తెలియజేస్తూ రిలే దీక్షలో పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జనాభా లెక్కలలో సమగ్ర కులగణన జరిపించాలి తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42%కి రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించాలి. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి అని గత ఎనిమిది రోజులుగా చేస్తున్న బీసీ ఉద్యమకారుడు రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ అమరణ నిరాహార దీక్షకు మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన దీక్షను చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు దీక్ష కు మద్దతుగా బీసీ జేఏసీ అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,సంచార జాతుల సంఘము జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బీసీ జేఏసీ చెన్నూర్ ఇంచార్జ్ ఆడెపు గణేష్, జైపూర్ మండల అధ్యక్షులు వేముల మల్లేష్, జైపూర్ జేఏసీ నాయకులు గుండు రాజేష్, గుండు తిరుపతి, ఆర్కె సంతోష్, (ఇందరం ఎంపీటీసీ) మెండే మల్లేష్ (బీమారం బీసీ జేఏసీ నాయకులు) అంకం సతీష్, ఆరెందుల రాజేశం, బీసీ జేఏసీ యువజన నాయకులు పిట్టల రవీందర్, ఎండీ లతీఫ్ కూర్చవడం జరిగింది. ఈ దీక్ష ను బీసీ నాయకులు డాక్టర్ రఘునందన్ ప్రారంభించగా ఈ దీక్ష కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డాక్టర్ నిలకటేశ్వర్ , బీసీ సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, డాక్టర్ రాజకిరణ్, సురేంద్రచారీ, యాదవ్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పెండ్లి అంజయ్య ,జిల్లా నాయకులు కురుక్యాల రమేష్ సంఘీభావం తెలిపినారు

# ఝార్ఖండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించాలి

వలిగొండ ఏప్రిల్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఝార?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఆయన మంగళవారం టి యు జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల.ఊసే లేదని జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్ధన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్ చౌటుప్పల్ మండల్ ఉపాధ్యక్షులుగా ఈ పూరి శేఖర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బ. లక్ష్మయ్య. చీమ కండ్ల శ్రీనివాస్ జోగు యాదయ్య నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు

# -కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల.

బీజేపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండల బీజేపీ అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నారని ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయడం లేదన్నారు. సన్న బియ్యం ఇస్తున్నామని సంకలు కొట్టుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం ఇచ్చే 5 కేజీల సన్న బియ్యం గురించి చెప్పకుండా దొంగ డ్రామాలు ఆడుతుందాన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పేదలకు ఇండ్లు ఇస్తూ.. వాటికి ఇందిరమ్మ ఇండ్లని పేరు పెట్టడం దారుణమన్నారు. ప్రతి రేషన్ షాప్ దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ను అధికారికంగా పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులని గెలిపించి..దొంగ కాంగ్రెస్ ప్రభుత్వానికి మన సత్తా ఏంటో చూపెట్టాలని అన్నారు... ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి మాజీ మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు జిల్లా కౌన్సిలర్ మెంబర్ రెడ్డప్ప సీనియర్ నాయకులు దోమ నాగరాజు డి. వెంకటేశ తిమ్మారెడ్డి కృష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి కాజా గోకారి లోకరాజు నాగరాజు సాయినాథ్ రెడ్డి ప్రసాద్ బలరాం తిరుమల్ రంగ స్వామి ఈరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# - క్రికెట్ పోటీలు ప్రారంభించిన.

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా గట్టు మండలం బల్గెర గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దిగంబరస్వామి జాతరసందర్భంగా మాజీ జడ్పీటీసీ,బాసు శ్యామల, హనుమంతునాయుడుఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ముందుగా, క్రీడాకారులను పరిచయం చేసుకొని,క్రీడాకారులతో కలిసి బ్యాట్‌బాల్ చేతపట్టి తన క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహణ వల్ల యువకులు మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతుందని అన్నారు.క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి అని తెలిపారు. గత కేసిఆర్ ప్రభుత్వం లో సైతం క్రీడలకు అధిక ప్రాధాన్య ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా,మద్దిలేటి,బాసు గోపాల్,వీరన్న, బొజ్జయ్య నాయుడు,బత్తలయ్య,సిద్దు, దోర్నాలవీరేష్,ఆంజనేయులు,రాజు గోపాల్,రాజు,వీరేష్,నాయుడు,జాను,మరియుక్రీడాకారులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసిసిబికి ఉత్తమ ప్రతిభ అవార్డు...

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఏప్రిల్ 8)



ఉమ్మడి మెదక్ జిల్లాలో 2024, 25 సంవత్సరానికి పాపన్నపేట బీసీసీబీ బ్యాంక్ కు ఉత్తమ ప్రతిభా అవార్డు లభించింది. ఈ మేరకు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సీఈవో శ్రీనివాస్, డిడిఎం లు కృష్ణ తేజ, నిఖిల్ కుమార్ ల చేతుల మీదుగా పాపన్నపేట బ్యాంక్ మేనేజర్ కిషన్ సోమవారం సాయంత్రం సంగారెడ్డిలో ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు . ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తాము పాపన్నపేట బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టినప్పుడు 39 కోట్ల బిజినెస్ కొనసాగేదని తాము వచ్చాక 51.5 కోట్లకు బిజినెస్ తీసుకెళ్లామని వెల్లడించారు. 35 శాతం అభివృద్ధి సాధించిందని ఆయన వివరించారు. ఉమ్మడి జిల్లాలో తమ బ్యాంకుకు ఉత్తమ ప్రతిభ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. తమ బ్యాంకులో గోల్డ్ లోన్, లాంగ్ టర్మ్ తదితర రుణాలు పెద్ద ఎత్తున అందిస్తున్నామని వెల్లడించారు. బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నామని తులం బంగారం కు 58 వేల వరకు ఇస్తున్నట్లు ఆయన వివరించారు. తాము బ్యాంకును ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కిషన్ ను పాపన్నపేట యువజన నాయకుడు లింగంపేట నరేందర్ గౌడ్ అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు...

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,08-04-25భద్రాచలం నియోజకవర్గం...భద్రాచలం మండలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండలం , రేగుపల్లి గ్రామానికి చెందిన తోటమల్ల సంగీతరావు గారు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొంది, సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా 50,500రూ చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా అందజేశారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు...

# సద్దాలోని పల్లి గ్రామ అంగన్వాడి సెంటర్లో విసిపిసి మీటింగ్.

-అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని సద్దాలోనిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో విసిపిసి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ.. బాలల సంరక్షణ పై ప్రతి ఒకరి కి బాధ్యతలు ఉండాలి, ప్రతి తల్లిదండ్రులు పిల్లలను పనికి పంపకూడదు బడికి పంపాలి అన్నారు. విద్య నేర్చుకుంటే వినయ విధేయత పెరుగుతుంది భావితరాలకు బాటలు వేస్తుంది జ్ఞానం పెంచుతుంది సమాజంలో జ్యోతి లాగా వెలిగేది ఒక విద్యతోనే సాధ్యం అవుతుందని అన్నారు.విద్యను ప్రతి ఒకరు వినయ పూర్వకంగా మక్కువ చేసుకొని చదువుకోవాలి అన్నారు. తదుపరి అనాధ పిల్లలు,తల్లిదండ్రులేని పిల్లలు ఉన్నట్లయితే వారికి ప్రత్యేకమైన పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి అన్నారు.అదే విధంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలపై బాధ్యత తీసుకోవాలి, అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలను వయసు రాకముందే వివాహాలు చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు అంటూ...తల్లితండ్రులు ప్రతి ఒక్కరు గమనించవలసిన అవసరం ఉంది అన్నారు. చిన్న వయసులో వివాహాలు చేయడం చట్టం ప్రకారం నేరం.. అలాగే వారి సంరక్షణకు ఇది భంగం వాటిల్లకుండా ప్రతి తల్లిదండ్రులు 18 సంవత్సరాలు నిండిన తర్వాత చేయడం వివాహాలు ఉత్తమం అని అన్నారు. అంగన్వాడి శిశువులకు బరువు లేని పిల్లలకి బాల అమృతం జావాలు ఇవ్వడం వారి ఆరోగ్య పరిరక్షణ పెరుగుతాయి అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణ,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నల్లన్న, శ్వేత టీచర్,పంచాయతీ సెక్రెటరీ రేణుక,గ్రామ పెద్దలు, ఈ మీటింగ్ లో పాల్గొన్నారు.

# తెలంగాణ జెన్కో సిఎండి ఎండిసందీప్ కుమార్ సుల్తానా మణుగూరు బిటిపిఎస్ పర్యటనలో కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా మండల నాయకులు

ప్రజా గొంతుకు ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



బి టి పి ఎస్ లో నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కారం చేయాలని జెన్కో సిఎండి ని కోరిన సిపిఐ నాయకులు. మణుగూరు మండలంలోని చిక్కుడు గుంట గ్రామంలో ఉన్న మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బి టి పి ఎస్ ను మంగళవారం నాడు జెన్కో సిఎండి ఎండిసందీప్ కుమార్ సుల్తానా పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య గారు నియోజకవర్గం కార్యదర్శి సూ రెడ్డి పుల్లారెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు గారు, స్థానిక నాయకులు పులిగల రమేష్, మేడ వెంకటేశ్వరరావు రైతులు కలిసి సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బి టి పి ఎస్ వలన రోజుకు పొల్యూషన్ డస్ట్ విపరీతంగా ఇండ్ల మీద పడుతుందని దీనివలన అనేక ఇబ్బందులు పడుతున్నామని, కావున డస్ట్ రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, మద్దెల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, ఇప్పుడు చిక్కుడుగుంట గ్రామానికి సంపు ఏర్పాటు చేయాలని, సంపు ఏర్పాటు చేయడం వలన గ్రామ ప్రజల కు మంచినీటి సౌకర్యం కలుగుతుందని, చిక్కుడు గుంట గ్రామంలో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని జెన్కో సిఎండి దృష్టికి సిపిఐ బృందం తీసుకెళ్లడం జరిగింది. వారు స్పందించి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# -మంజులదేవి మృతదేహానికి నివాళులు అర్పించిన...

యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా గద్వాల పట్టణం 2 వ వార్డు కి చెందిన గోపాల్ రెడ్డి సతీమణి మంజులదేవి మృతి చెందగా విషయం తెలుసుకున్న యువ నేత బండ్ల సాయి సాకేత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ... కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యువ నాయకుని వెంట మార్కెట్ వైస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ మురళి,శ్రీనివాస్,సంగాల నర్సింహులు, నాగేందర్ యాదవ్, మన్నాపురం మహబూబ్,పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎం ఆర్ ఎఫ్ వెంకటేష్లు తదితరులు ఉన్నారు.



# -అభిలాష్ జమ్ములమ్మ మాజీ డైరెక్టర్ కు సన్మానం.

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలో జములమ్మ మాజీ డైరెక్టర్ కు శాలువాతో సన్మానించి ఆలయా కార్యనిర్వాహణ అధికారి పురేందర్ కుమార్,రవిప్రకాష్ లు జమ్ములమ్మ దేవాలయం మాజీ డైరెక్టర్ అభిలాష్కు 56వ పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని.. కోరుతూ.. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ..శాలువాతో సన్మానించారు. ఆలయ కార్యనిర్వాహన అధికారి పురేందర్ కుమార్,రవి ప్రకాష్లు జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు.



# ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన పల్లికొండ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు కాగా మృతిని కుటుంబం పేదరికంతో ఉండడంతో ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయూతని అందించారు ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన రామాజీపేట యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేశారు కాగా వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు ఆర్థికచేయుతనందిస్తూ ఉంటారు పల్లికొండ లక్ష్మి నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం 48,350 రూపాయలు అందజేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు

# సత్యనారాయణపురం పంచాయతీలో పలు సమస్యలతో విలవిల

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



.వెంటనే పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమం చేపడుతాం. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో సమస్యలు విలువతాండవం చేస్తున్నాయనీ వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరిన సిపిఎం పార్టీ మండల కమిటీ. ఇప్పటికీ సత్యనారాయణపురం గ్రామంలో ఒక వీధిలో త్రీ ఫేస్ కరెంట్ కావాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవడం లేదనీ అలాగే వీధిలో మూడు స్తంభాలు అవసరమని వాటిని ఇకనైనా గుర్తించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు కోరారు. అదే గ్రామంలో రెండు సిసి రోడ్లు, మరియు మిషన్ భగీరథ నీళ్లు కొన్ని వీధులకు మాత్రమే వస్తున్నాయనీ మిగతా వీధులకు అసలు నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు కు ప్రజలు గురవుతున్నారని ఈ సమస్యలపై అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు సిపిఎం పార్టీ మండల నాయకులు యందు మొరపెట్టుకున్నారు. సత్తెనపురం పంచాయతీలోని సమస్యలను ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించే విధంగా చూడాలని లేనియెడల ప్రజలందరినీ ఐక్యత చేసి దశల వారి పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి శాఖ సభ్యులు శ్యామల కాంతయ్య, ఊయిక లక్ష్మయ్య, గట్టుపల్లి కాంతమ్మ, కోరం రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నవతరం ఆధ్వర్యంలో దోమందుల సామేలు కు జన్మదిన వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు జన్మదిన వేడుక నవతరం ఆధ్వర్యంలో వారి స్వగృహమునందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దోమందుల సామేలు మాట్లాడుతూ నా జన్మదినాన్ని నవతరం ఆధ్వర్యంలో నిర్వహించటం ఎంతో ఆనందంగా ఉందని నా జన్మదినం సందర్భంగా దీక్షపరులు మరియు మర్యాదల సభ్యులు ఎరుపాలెం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ నారపు ఏసు నా గృహానికి ఇచ్చేసి నన్ను ఆశీర్వదించి నేను ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ మారపాక బాబురావు నరేష్ మరియు గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి కిషోర్ రెడ్డి గురజాల సత్యనారాయణ కర్నాటి సుధాకర్ రెడ్డి వేముల వెంకటేశ్వరరావు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి కురుకూరి రవి చాట్ల బాబు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు కొర్లపాటి శ్రీనివాసరావు కుంపటి శ్రీనివాసరావు సక్కుర్తి ముత్యాల రావు బొబ్బిళ్ళ పాటి కిష్టాపూర్ వెంకన్న మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.






# ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఘనంగా లింగాల కమల్ రాజు తనయుడు అభ్యుదయ్ పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మానసిక వికలాంగులకు అన్నదానం మరియు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిర నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తనయుడు అభ్యుదయ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి,కౌన్సిలర్ అప్పారావు, ఆళ్ల నాగబాబు, ఇక్బాల్, వేల్పుల శివ,చంపసాల కొండ షేక్ జాన్ సైదా షేక్ మౌలాలి అబ్దుల్ కురేసి,నాగులవంచ రామారావు, చిదిరాల రాంబాబు లంక మల్ల నాగేశ్వరరావు కోట కోటి,పల్లెపాటి కోటేశ్వరరావు సీతారాములు తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# చిన్న హనుమాన్ జయంతి కి సిద్ధమవుతున్న కొండగట్టు

ప్రజా గొంతుక /,మల్యాల

మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రలలో ఒక్కటైన మల్యాల మండలం ముత్యంపేట –కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం భక్తుల రాకతో ఆలయం లో సందడి నెలకొంది.ఈ నెల 11వ తేది నుండి 13 వరకు చిన్న హనుమాన్ జయంతి జరగనున్న నేపథ్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెట్టకుండా ప్రణాళిక ప్రకారం చలువ పందిళ్లు,త్రాగునీరు, క్యూలైన్లో, కోనేరు,సులబ్ కాంప్లెక్స్ లు, మాలవిరమణకు ప్రత్యేక మండపము అన్ని ఏర్పాట్లు చేస్తున్న అధికారులు తెలిపారు. హనుమాన్ జయంతి సమీపిస్తున్న తరుణంలో దీక్షాపరులు కొండ చేరుకొని స్వామి వారిని దర్శనం చేసుకొని మాల విరమణ చేస్తున్నారు. దీంతో దీక్ష పరులు, భక్తులతో కొండ కిటకిట లాడుతోంది. సాధారణ రోజులలో స్వామివారికి ప్రీతికరమైన రోజులు మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.ప్రతి యేటా జయంతి కి ముందు అధిక సంఖ్యలో భక్తులు, దీక్ష పరులు దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు,మొక్కులు చెల్లించుకుంటారు.

# మల్దకల్ ఉన్నత పాఠశాలలో నీటి శుద్ధి యంత్రం ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి 8 (ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో నీటి శుద్ధి యంత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ ఆంజనేయ రెడ్డి మల్దకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ నందికర్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలన్న తపన ,సదుద్దేశంతో ఈ నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాల యందు ప్రారంభించామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేష్, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎస్సై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందికర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, మండల నోడల్ ఆఫీసర్ నరేష్, సెక్టోరియల్ ఆఫీసర్ అంపయ్య, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు, ముజీబ్ ,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకోలేని పరిస్థితిలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం

ప్రజల సమస్యలను పరిష్కరించాలి, చౌటుప్పల్ మైనార్టీ గురుకురాల పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

బిబిబిఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను,చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెం లో మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడాన్ని అధికారులకు తెలియజేద్దామంటే చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో తీసుకునే పరిస్థితి లేదు. కార్యాలయ సిబ్బంది లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున చౌటుప్పల్ మండలంలోని ఆర్డిఓ కార్యాలయంలో చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెంలో మైనారిటీ గురుకులాల పాఠశాల సర్వే నిర్వహించడం జరిగింది, అనంతరం సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన వినతి పత్రం తీసుకోకుండా టేబుల్ మీద పెట్టి వెళ్లిపోండని అనడం జరిగింది.మండలంలో ఉన్నటువంటి మైనారిటీ గురుకులాల్లో సొంత భవనాలు లేక అద్దె భవనాలోనే విద్య అభ్యసిస్తున్నారు.అద్దె భవనం రేకుల షెడ్యూల్లోనే కొనసాగిస్తున్నది. ఎండాకాలంలో రేకుల షెడ్డులో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.విద్యార్థులు సరైన మౌలిక వసతులు లేక మరుగుదొడ్లు లేక ఇబ్బందికి గురవుతున్నారనీ,ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే ఉన్నటువంటి అధికారులు కూడా చూసి చూడనట్లు వివరిస్తున్నారని, వినతిపత్రం ఇస్తుంటే కూడా తీసుకోకుండా అసభ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, పై అధికారులు వెంటనే స్పందించి ఆర్డిఓ కార్యాలయంలో ఉన్నటువంటి సిబ్బంది లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వరుణ్ మండల నాయకులు విక్రమ్ అభి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా సంగెం రమేష్

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 08 ఏప్రిల్ 2025.



బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ( నర్సంపేట నియోజకవర్గం), చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ ను వరంగల్ జిల్లా బీసీ సంక్షేమం కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంగెం రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి , వరంగల్ జిల్లా బీసీ సంక్షేమం కార్యదర్శి గా నియమించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, నర్సంపేట ఇన్చార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ , నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ , దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కందికొండ సదయ్య లు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హరీష్ రావును కలిసిన ముద్దసాని కిరణ్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



టిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మోత్కూర్ వెళు తుండగా వలిగొండలో కొద్దిసేపు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కలిసిన సందర్భంగా. హరీష్ రావును కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మత్స్యగిరి.లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్ధసాని.కిరణ్ కుమార్ రెడ్డి.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

ప్రజా గొంతుక ఏప్రిల్ 8 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



తన మరణంతో 3 వేల గ్రామాలను విముక్తి చేసిన వీరుడు... తన మరణంతో 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణం అయిన యోధుడు.... తన మరణంతో గ్రామాల్లో వెట్టి చాకిరిని నిర్మూలించిన ధీరుడు... తన మరణంతో గ్రామాల్లో మత సామరస్యాన్ని నెలకొల్పిన మహావీరుడు... ఇంత గొప్ప చరిత్ర కలిగిన "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి. అమరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య" (కడివెంటి గ్రా?, దేవరుప్పల మం? జనగాం జిల్లా, తెలంగాణ) నేడు కాల గర్భంలో కలిసిపోయాడు. అందుకే ఏ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం పోరాడుతూ మరణించాడో... అదే ప్రజల చేత ఈ చిత్రాన్ని నిర్మించాలని దర్శకుడు యం. సేనాపతి (సాయిబాబు) సంకల్పించుకున్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఇదో సంచలనం ఎందుకంటే ఒక వీరుడి జీవిత చరిత్రను ప్రజలే సినిమాగా తీయడం ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. ఆ గౌరవం మనందరి పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య"కు దక్కుతుంది. ఈ రకంగా మనం సినిమా తీసి మన "దొడ్డి కొమురయ్య" జీవిత చరిత్రను ప్రపంచానికి తెలియజేసి ఈ 77 ఏళ్లలో రాని గౌరవం, గుర్తింపు ఈ పాన్ ఇండియా సినిమాతో తీసుకువద్దాం. ఈ విధంగా మహావీరుడికి మనమందరం కలిసి ఘనంగా నివాళులు అర్పిద్దాం. ఆయన రుణం తీర్చుకుందాం. ఈ సమావేశం దేవరకొండ స్థానిక ఇన్స్పెక్షన్ బంగ్లా లో సినీ దర్శకుడు యం.సేనాపతి ( సాయిబాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏకుల రాజారావు ఎక్స్. ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజ్ దేవరకొండ ఈ యొక్క సమావేశానికి అన్ని కులాలకు సంబంధించిన వడ్డెర సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ , నాయి బహ్మణ సేవసంఘం మోహన్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణ చారి, మున్నూరు కాపు సంఘం జంగయ్య, వడ్ల కమ్మరి సంఘం వెంకటాచారి, మేదర సంఘం అధ్యక్షులు వెంకటయ్య, బీసీఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహిళా విభాగాలకు ఇన్చార్జ్ తెలంగాణ రాష్ట్రం కొండ లలిత, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు మేకల సురేష్, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మేడ సైదులు,యాదవ్ సంఘం కుంటిగొర్ల నాగరాజు, వెంకటేష్ నేత,మాల ఉద్యోగుల సంఘం కార్యదర్శి చేపూరి చెన్నయ్య, మాల మహానాడు వెంకటయ్య, ఏ ఎస్ ఎస్ డి దేవరకొండ కన్వీనర్ (సమతా సైనిక్ దళ) జిల్లా రాములు,బీసీ టీచర్ యూనియన్ రవీందర్, బీసీ ఉద్యోగుల సంఘం మధు,ఎర్ర. కృష్ణ, శ్రీరాములు, విఠలాచారి, బ్రహ్మచారి,బత్తుల దినకర్, ఈ సమావేశంలో సినీ దర్శకత్వం వయసున్న సేనాపతి ( సాయిబాబు) ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్ గా ఏకుల రాజారావు మరియు వైస్ చైర్మన్ గా ఇరగ దిండ్ల కృష్ణ ను ఎన్నుకున్నారు.

# మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ గారు.ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 8 కొండమల్లేపల్లి.





ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్ ఆధ్వర్యంలో చలివేంద్రం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉమ్మడి మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ గారు ఎండాకాలం దృశ్య ప్రజలకు దాహం తీర్చడానికి ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యం వారు ముందుకు వచ్చి గ్రామ ప్రజలకు మంచినీరు మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని వారు సూచించారు మరియు స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న నాయక్ పంచాయతీ కార్యదర్శి కీర్తి గ్రామస్తులు చంద్య, గుండ్య, జబ్బార్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ రూరల్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

-ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రం అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి,సీ.ఈ.సి గ్రూపుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ మంగళవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై ఉండగా,ఇంకా అప్లై చేయని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువును పెంచినట్టు,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.మొదటగా దరఖాస్తు చేసిన మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.అలాగే బ్యాక్ లాగ్ లో ఉన్న ఖాళీలకు కూడా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్య,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు.గత విద్యా సంవత్సరంలో పది,ఇంటర్‌లో 100% ఫలితాలు సాధించడంతో పాటు,పూర్వ విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారని అన్నారు.పాఠశాలలో3 ఎకరాల్లో విస్తరించిన ప్లే గ్రౌండ్, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా,400 మందికి సరిపోయే డార్మిటరీ,ఉచిత బోధన, భోజనం వంటి సదుపాయాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ల బోధనతో పాటు,ఉదయం నుండి రాత్రివరకు స్టడీ హౌర్స్,టీచర్లు,కేర్ టేకర్ల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.వివరాలకు 91 79950 57989 సంప్రదించాలని కోరారు.

# పద్మశాలి సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక.

జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 8 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండ ల అధ్యక్షుడిగా వంగర సాంబయ్య ,ప్రధాన కార్యదర్శిగా సామల ధనుంజయ్ (విజయ్) జిల్లా ప్రచార కార్యదర్శిగా బాసని బాలకృష్ణ, మండల యూత్ అధ్యక్షునిగా బాసని సాయి తేజ, గ్రామ యూత్ అధ్యక్షుడుగా గొట్టు ముక్కుల సుమన్ , మండల అధ్యక్షురాలుగా బాసని శాంత, గ్రామ అధ్యక్షురాలుగా దాసరి కల్పన, గ్రామ ప్రధాన కార్యద ర్శిగా బాసని రాణిని ఎన్ను కొని,రాష్ట్ర ,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో అఖిలభారత పద్మశాలి సంఘ నియామక పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ ప్రాంతా హనుమ కొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొచ్చు ఆనందం,రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్ ఉపాధ్యక్షులు వెంగళ వేణు గోపాల్, మండల అన్ని గ్రామాల పద్మశాలిలు అందరూ పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 08 ఏప్రిల్ 2025.




నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మంగళవారం రోజు న ( 08 ఏప్రిల్ 2025 ) ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , నియోకవర్గంలోని ఆర్ డబ్ల్యూఎస్ , మున్సిపల్, ఎంపీడీఓ , అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్,హరీశ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి,అజహర్,పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్,అన్ని మండలాల, ఎంపీడీవోలు,ఏఈలు పాల్గొన్నారు.



# మరిచెట్టుతండాగ్రామపంచాయతీ లో చలివేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక ఏప్రిల్ 8 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీలో ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్ ఆధ్వర్యంలో చలివేంద్రం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉమ్మడి మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ ఎండాకాలం దృశ్య ప్రజలకు దాహం తీర్చడానికి ఎం.ఎన్ విద్యా మందిర్ స్కూల్ యాజమాన్యం వారు ముందుకు వచ్చి గ్రామ ప్రజలకు మంచినీరు మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని వారు సూచించారు మరియు స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న నాయక్ పంచాయతీ కార్యదర్శి కీర్తి గ్రామస్తులు చంద్య, గుండ్య, జబ్బార్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(కొత్తగూడెం )2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తుల వస్త్రం కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కార్యాలయానికి చేరుకుంది. ఈ మేరకు ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ మంగళవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు (హెచ్ఎంలు) వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. పాఠశాలల వారీగా కేటాయించిన వస్త్రాన్ని ప్రధానోపాధ్యాయులు స్వీకరించి, ముందుగానే ఎంపిక చేసిన స్వయం సహాయక బృందాల దర్జీలకు అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క కొలతల ప్రకారం, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా దుస్తులను కుట్టించాలని ఆయన కోరారు.విద్యార్థులకు సరైన సమయంలో దుస్తులు అందేలా చూడాలని హెచ్ఎంలకు ఎంఈఓ సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే దుస్తులు సిద్ధంగా ఉంటే విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు హాజరుకావడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సకాలంలో వస్త్రం అందడం వల్ల కుట్టి, విద్యార్థులకు అందించడం సులువు అవుతుందని వారు పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి లభించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు అందుతాయని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏసీబీ వలలో జమ్మికుంట ఐకెపి సీసీ సురేష్.

పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన అవినీతి తిమింగలం..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏసీబీ డి.ఎస్.పి రమణమూర్తి ఆధ్వర్యంలో ఐకెపిలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ 10000 పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఐకెపి కార్యాలయం కు కూడా అవినీతి మకిలి పట్టింది. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలం లోని ఐకేపీ కార్యాలయంలో పెద్దంపల్లి గ్రామానికి చెందిన స్వప్న వి ఓ ఏ గా విధులు నిర్వహిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జీతం డబ్బులు చెక్కు ఇవ్వాలని అడగగా, 20000 రూపాయలు లంచం ఇస్తే నే నీకు చెక్కు ఇస్తాను, అని అన్నారు అని స్వప్న తెలిపారు. కాగా నాలుగు వేల రూపాయలు ఇచ్చాను,అని వివరించారు. అయినా కూడా 15000 రూపాయలు ఇస్తేనే చెక్ పాస్ చేస్తా అని, లేకపోతే ఇవ్వడం కుదరదు అని సురేష్ అనగానే, నాకు వేరే మార్గం లేక మంగళవారం నాడు 10000 రూపాయలు ఇస్తాను అని చెప్పగా,సురేష్ సరే అన్నారు అని తెలిపారు.వేరే గత్యంతరం లేక ఎసిబి వాళ్లను సంప్రదించడం జరిగింది అని స్వప్న అన్నారు. కాగా కొన్ని గవర్నమెంట్ కార్యాలయలు అక్రమాలకు అడ్డాగా మారాయి. చిన్నస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు పనికో ధర నిర్ణయించి డబ్బులు దండుకోవడం నిత్యకృత్యంగా మారింది. కానీ ఇ అవినీతి చేప సురేష్ లంచం డిమాండ్ చేయడం తోనే స్వప్న ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, ఇ సురేష్ అవినీతి బండారం బయటపడింది. స్వప్న నుంచి 10 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం నాడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా ఇ అవినీతి తిమింగలం సురేష్ దొరికిపోయారు.

# ప్రధానోపాధ్యాయుల అత్యవసర సమావేశం ఏర్పాటు

గండీడ్ ఏప్రిల్ 8 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అత్యవసర సమావేశం నిర్వహించారు.విద్యార్థుల ఏకారుప దుస్తులు గురించి కొలతలు సరైన సమయంలో అందరూ టైలర్ కు ఇవ్వాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను సమ్మేటివ్ అసేస్మెంట్(ఎస్ ఏ- 2)పరీక్షలకు సన్నదం చేయాలని మరియు చివరి పని దినం తేది 23.04.2025 రోజు పాఠశాలలోని ప్రతి విద్యార్థికి క్యుములేటివ్ రికార్డ్ ఇయ్యలని మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్ కోరారు.మీటింగ్ లో గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ కృష్ణవేణి పవార్,తిరుపతమ్మ, విజయ లక్ష్మి,మిగతా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు టి.ఎస్. సీ పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎం. చంద్రకాంత్,పి.ఆర్.టి.యు టి.ఎస్, అధ్యక్షులు ఎ.శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య టి.ఎస్.సీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# నూన్సావత్ శక్రూ నాయక్ గారి భౌతిక కాయానికి నివాళులర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 8 కొండమల్లేపల్లి.



చందంపేట మండల మాజీ ఎంపీపీ నూన్సావత్ పార్వతి చందు నాయక్ ఏ ఈ గారి తండ్రి నూన్సావత్ శక్ర నాయక్ గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు చందంపేట మండల పరిధిలోని తెల్దేవారిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో నూన్సావత్ శక్రూ నాయక్ గారి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీలు సర్వయ్య యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాధ్య నాయక్, మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ సర్పంచులు పాప నాయక్,దొండేటి మల్లా రెడ్డి,భోజ్యా నాయక్,అనంతగిరి, మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య, జైపాల్ రెడ్డి, శవ్వ నారాయణ, లక్ష్మా నాయక్, బాలు నాయక్, చంద్రయ్య,నాగేశ్వర్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రాథోడ్,నాయక్, ముత్తు యాదవ్,హన్మ నాయక్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
ప్రజా గొంతుక/శంషాబాద్ ప్రతినిధి (రవీందర్ గౌడ్)



శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇంద్ర రెడ్డి కాలనీలో ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిటికెల సుగుణమ్మ, చిటికెల మహేష్ మరియు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వారి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్లు లబ్ధిదారులకు అందజేశారు. సంఘటన సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేద కుటుంబాలకు ప్రత్యేకంగా నిధులు అందించడం జరుగుతుందని, ముఖ్యమంత్రి సహాయం వారిని మరింత ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా, శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ, మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఈ చర్యలు ఎంతో కీలకమని చెప్పారు. ఈ సందర్భంగా నర్సింహా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి ఛైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గదిలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా ఆదుకుంటున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికందరికీ సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నర్సింహా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి ఛైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మరియు ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేని డయాగ్నొస్టిక్ ల్యాబ్ సెంటర్ల పై చర్యలేవి.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తూ తూ మంత్రంగా అధికారుల దాడులు,పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ల్యాబ్ లు.ఏ అర్హత లేకుండా ల్యాబ్లో టెస్టులు చేస్తున్న వ్యక్తులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీనగరం, చిన్న నల్లబెల్లి, పెద్ద నల్లబెల్లి, చర్ల మండలంలో ఆర్ కొత్తగూడెం కుదునూరు కలివేరు కొన్ని చిన్నచిన్న గ్రామాలలో అనుమతి లేని దయాగ్నస్టిక్ ల్యాబ్ సెంటర్ల పై తుతు మంత్రాంగానే జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.?పట్టణంలో మండల కేంద్రాలలో చిన్నచిన్న గ్రామాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా డయాగ్నొస్టిక్ ల్యాబ్ సెంటర్లను నడుపుతున్నారని. ఆరోపణలు ఉన్నాయి.కొన్నిచోట్ల అర్హత గల ల్యాబ్ టెక్నీషియన్లు లేకుండానే డయాగ్నొ స్టిక్ సెంటర్లు నిర్వహిస్తుండడంతో రక్త గ్రూప్లో తేడాలు వస్తున్నాయి.పాత కాలం నాటి పరీక్ష మిషన్లతో పరీక్షలు చేస్తూ దందా కోనసాగిస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలుచోట్ల భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు మండల కేంద్రాలలో సెంటర్లను ఏర్పరచుకొని విద్యార్హతలు లేని వాళ్ళ సైతం తప్పుడు పత్రాలు సమర్పించి ల్యాబ్ లను నడుపుతున్నారని గుసగుసలు వినపడుతున్నాయి కొన్ని ఆరోపణలు కూడా ఉన్నాయి.. అర్హతలు లేకున్నా మిషన్లు కొనుగోలు చేసి దందా చేస్తున్నారు.చాలా డయాగ్నొస్టిక్ సెంటర్లలో రక్త పరీక్షల్లో తప్పుడు సమాచారాలు ఇస్తున్నారని కొంతమంది సిటిజన్స్ తెలిపారు.ఒక డయాగ్నొస్టిక్ సెంటర్ కు ఇంకోడయాగ్నొస్టిక్ సెంటర్ల రిపోర్టులు చూస్తే ఒకేలాగ ఉండకుండా తప్పుల తప్పులుగా ఉంటున్నాయని ఆందోళన చెందారు.గతంలో దుమ్ముగూడెం మండలంలో ఈ మాదిరిగానే తప్పుడు రిపోర్టుల వల్ల కొంతమంది రోగులు అనా రోగ్యానికి గురైన సందర్భాలు ఉన్నాయి. సంబంధిత జిల్లా వైద్య అధికారులు ల్యాబ్ సెంటర్ లపైన దాడులు నిర్వహించి అనుమతి.అర్హత లేకుండా నడుస్తున్న వాటిని తక్షణమే మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని కొంతమంది స్థానికులు.డిమాండ్ చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం మూలంగానే కొత్త కొత్త డయాగ్నొస్టిక్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని చెప్పారు. ఎవరో చెప్తే గానీ ల్యాబ్ సెంటర్ లపై జిల్లా వైద్యాధికారులు దాడులు చేయలేని పరిస్థితి దాపురించిందని తెలిపారు. అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేశామా లేదా అనే విధంగా వారి వ్యవహారం ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు అన్ని ల్యాబ్ సెంటర్ లపై దాడులు నిర్వహించి రోగుల ప్రాణాలను కాపాడాలని సీనియర్ సిటిజన్స్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# వరి ధాన్య కొనుగోలు కేంద్రాల సందర్శన

ప్రజా గుంతకల్ న్యూస్/ చౌటుప్పల్

పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గుండ్లబాయి సంతంగి అంకిరెడ్డి గూడెం ఎస్ లింగోటం నేలపట్ల మందోళ్లగూడెం కేంద్రాలను సింగిల్ విండో ఛైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు.ఆయా కేంద్రాలలో రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు తమ ధాన్యంలో తాలు, పెడ్డ, రాళ్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. అతి త్వరలో పిఎసిఎస్ చౌటుప్పల యొక్క వరి ధాన్యం కేంద్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు యొక్క కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై రమేష్ పాల్గొన్నారు.

# కులం మతం అని భేదం లేనిదే కాంగ్రెస్ పార్టీ

గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ. ఆధ్వర్యంలో – జైబాపు, జైభీమ్, జైసంవిధాన్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలనుగుడ గ్రామం లో దేశంలో మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పెంటా రెడ్డి విమర్శించారు. మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ బండరాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొలనుగుడ గ్రామంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యాడ్ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడారు. దేశంలో అడుగడుగునా అవహేళన చేసేలా మోదీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆరోపించారు. కేంద్ర మంత్రి అమిత్ అంబేద్కర్పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఫీజు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేశ్ గౌడ్, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎండీ అఫ్జల్బేగ్, సరికొండ జగన్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సయ్యద్ అజీజ్, ఎండీ సులేమాన్, మంద సాయిలు, దంతోజు నర్సింహాచారి, డైరెక్టర్లు కె.విష్ణువర్ధన్రెడ్డి, ఏ.సురేందర్, నాయకులు కొలనుగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వేణుగోపాలకృష్ణ, బండ రాజు ,బండ కిష్టయ్య, బండ మహేందర్,బండ మల్లేష్ వేల్పుల శేఖర్, యాదవ్, ఎస్ డి సలీం, బండ దేవేందర్ ,ఆధర్ల జంగయ్య , ఎండి అన్వర్ ,ఆధర్ల రాజశేఖర్, మదునూరి రవీందర్ ,బండ మల్లేష్ ట్రాక్టర్ , వేల్పుల అంజయ్య ,వేల్పుల జంగయ్య, వేల్పుల అచ్చయ్య , ఆధర్ల బాలరాజు ,, గ్రామ చిన్న పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నీరుకుళ్ల గ్రామంలో 12న పూలే దంపతుల విగ్రహావిష్కరణ

ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య, దర్శకులు ఉడుగుల వేణు
ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ ఏప్రిల్ 8 :

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో మంగళవారం గంటలకు పూలే దంపతుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 న గ్రామంలో జరగబోయే పూలే విగ్రహ దంపతుల ఆవిష్కరణ మరియు బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు పిట్టల రాజమౌళి మాట్లాడుతూ ఏప్రిల్ 12 న జరిగే పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణకు మరియు బహిరంగ సభ కు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కంచ అయిలయ్య,విరాట పర్వం సినిమా దర్శకులు ఊడుగుల వేణు, ప్రొఫెసర్ గడ్డం కృష్ణ, నిట్ ప్రొఫెసర్ ఆనంద కిషోర్, రిటైర్డ్ ప్రొఫెసర్ ననుమాస స్వామి, సామాజిక ఉద్యమకారులు చంద్రకళ, బహుజన వాగ్గేయకారులు మచ్చ దేవేందర్, మరియు రేలా విజయ్ బృందం హాజరు అవుతున్నారు కావున ప్రజలు అధిక సంఖ్యలో హాజరయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి, గౌరవ అధ్యక్షులు వంగేటి రాజమౌళి, కోశాధికారి పంచనేని రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్లు అర్శం బలరాం, ఉడుత సంగీత మహేందర్, న్యాతని ప్రవీణ్, నద్దునూరి రఘు, న్యాతని శేఖర్, పసుల స్వామి, వంగేటి సత్యం, కోడెపాక కుమార్, అర్శం చిరంజీవి, మేడ మల్లికార్జున్, తడక వీరస్వామి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# శాసన మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 8 కొండమల్లేపల్లి.



తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా నూతనంగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ గారు,అద్దంకి దయాకర్ గారు, ప్రముఖ సినీనటి మరియు రాజకీయ నాయకురాలు విజయశాంతి గార్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గారితో కలిసి నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజాసేవ మరియు ప్రజల సంక్షేమం కోసం నూతన సభ్యులు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వారి అనుభవం, నాయకత్వం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, పటేల్ మహేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం

యాస నరసింహారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమములో మంగళవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాస నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారన్నారు.ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు.అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ జరుగుతుందని,నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి వెంకట్ రెడ్డి,పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# చర్ల మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచిత ఆర్వో ప్లాంట్ ప్రారంభం.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

దానం చేసే గుణం లో చర్ల ముందంజ.చర్ల సీఐ రాజు వర్మ చేతుల మీదుగా ప్రారంభం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దానగుణంలో చర్ల మండల ప్రజలు ముందంజలో ఉండడం అభినందనీయమని చర్ల సీఐ రాజు వర్మ అన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉచితంగా దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభించారు.సీఐ రాజు వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులకు ఆర్ఓ ప్లాంట్ ఉచిత మంచినీటి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు లీటర్ మంచినీటి బాటిల్ కొనుగోలు చేయాలంటే 20 రూపాయలు ఖర్చవుతుందని ఈ పథకం ద్వారా ప్రజలు త్రాగు నీటిని ఉచితంగా పొందవచ్చునని అన్నారు.దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు దాతలు.ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 8 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి 65వ పుట్టినరోజు వేడుకలు గ్రామస్తులు రాజకీయ నాయకులు ఆయన అభిమానులు శాయంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాజిరెడ్డికి కేక్ కట్ చేసి సీట్లు తినిపించి రాజిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాజిరెడ్డి హాస్పిటల్ లోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# మార్కెట్ యాడ్ చైర్మన్ కృష్ణనాయక్ ని కొలనుగూడ గ్రామస్తులు సన్మానించారు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలనుగూడ గ్రామంలో నూతనంగా మార్కెట్ యాడ్ చైర్మన్ కృష్ణా నాయక్ సన్మానించిన జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ని కొలనుగుడ గ్రామస్తులు బండ రాజుబండ.వేణుగోపాలకృష్ణ బండ మహేందర్ బండ మల్లేష్ ఎండి సలీం ఆధార్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు .

# రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 08, (ప్రజా గొంతుక)





ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఎం.ఈ రెడ్డి గార్డెన్స్ లో మాననీయ భారతరత్న "శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ శతజయంతి ఉత్సవాలు మరియు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, ఏవిఎన్ రెడ్డి, అంజి రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, మాననీయ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయ్, మన దేశానికి ఆదర్శంగా నిలిచారని, ఆయన రాజకీయం విలువలపై ఆధారపడినది, దేశం పట్ల ఉన్న ఆయన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో గణనీయమైన పురోగతి సాధించింది.ఈ కార్యక్రమం సందర్భంగా వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం ఒక శుభ సంకేతమని చెప్పారు. ఆయన నాయకత్వంలో రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలకు ఉత్తేజం కలుగుతుందని ఆశిస్తున్నారు.అలాగే, ఎల్బీ నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలలో రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించే దిశగా కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై ఉండాలని వారు ఆకాంక్షించారు. "మీకు అండగా మేమున్నామని పోరాడి గెలుదాం" అని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు వసంత కుమార్ యాదవ్, మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్, మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి, నరేందర్ రెడ్డి, మనుభూషణ్, సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్ శేరిలింగంపల్లి పరిధిలోని రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, బీజేపీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మరియు ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తుంది - శ్రీరాములు అందెల

రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ప్రమాదం పొంచి ఉంది - శ్రీరాములు అందెల

జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో బిజెపి జెండా ఆవిష్కరణలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాద సైదాంతిక పునాదులపై ఏర్పడి దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అంకుటిత దీక్షతో కృషిచేస్తూ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తూ దేశానికి పునర్వైభవం తీసుకొచ్చి దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈరోజు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా గుర్తింపు తెచ్చుకుందని మరి అలాంటి పార్టీలో భాగస్వామ్యం అవడం మనమందరం అదృష్టంగా భావించాలని కొనియాడారు. గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తున్నాయని వారిని ఓటు బ్యాంకు గా తయారుచేసి ఎన్నికల్లో ఉపయోగించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ప్రమాదం పొంచి ఉందని మరి అలాంటి రోహింగ్యాలకు జల్‌పల్లి మున్సిపాలిటీ అడ్డాగా మారిందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రోహింగ్యాలను గుర్తించి వారికి అందుతున్న ప్రభుత్వ ఫలాలను మరియు గుర్తింపు కార్డులను రద్దుచేసి తిరిగి వారి సొంత దేశానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వివేకానంద గౌడ్ (కపిల్ గౌడ్), జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శాంత్ కుమార్, గొరిగే మల్లేష్, బిజెపి ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, చించోలి గణేష్, బీజేపీ నాయకులు హరికృష్ణ, రాజేందర్, శివకుమార్, భరత్, శ్రీను, నవీన్, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు సరిగా హాజరు కాని వ్యక్తికి 14 రోజుల రిమాండ్.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 8 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల మన కేంద్రానికి చెందిన వడ్డేపల్లి మహేందర్ కు కోర్టుకు సరిగా హాజరు కాకపోవడంతో మెజిస్ట్రేట్ 14 రోజులు జైలు శిక్ష విధించింది వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వడ్డేపల్లి మహేందర్ తన భార్యతో గొడవపడిన కేసులో 2022 సంవత్సరంలో అప్పటి పోలీసులు మహేందర్ పై కేసు నమోదు చేశారు ఈ నేపథ్యంలో నిందితుడు కోర్టుకు సరిగా హాజరు కాకపోవడంతో నాన్ బెలేబుల్ వారెంట్ ఇవ్వగా అతనిని శాయంపేట పోలీసులు మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించింది.

## వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము, జల్పల్లి మున్సిపాలిటీ, జల్పల్లి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ అధికారుల ( హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు) తో సమీక్ష సమావేశాము నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజవర్గము శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో ప్రజలకు ఎటువంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరియు వాటర్ లైన్మెన్లు కూడా దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జలమండలి అధికారులు వాటర్ లైన్ మ్యాన్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనకై మహాసభ విజయవంతం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు.కురుమళ్ళ శంకర్. ఆధ్వర్యంలో పాంప్లెట్ ఆవిష్కరణ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో. బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేల్ల శంకర్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభ విజయవంతం చేయాలని.కరపత్రం రిలీజ్ చేయడమైనది. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలపై. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరు చేయాలని.లేనిపక్షంలో. రాష్ట్రమహాసభల్లో.తీర్మానించి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని. ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో.బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేల్ల శంకర్. కొత్తగూడెం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ జక్కులు పాల్గొన. మీడియా అకాడమీ జిల్లా అధ్యక్షులు.దాసరి సాంబశివరావు.బీసీ సంఘం నాయకులు.ఆముదాల బాలకృష్ణ. బీసీ సంఘం నాయకులు.జక్కుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టియు జేఏసి చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు గా ఈపూరి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఈపూరి శేఖర్ ను తెలంగాణ జేఏసీ చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేసిన టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ మన రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఆయన మంగళవారం టి యు జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల.ఊసే లేదని జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు.లక్ష్మయ్య. చీమకండ్ల శ్రీనివాస్ జోగు యాదయ్య నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో...అత్తిలి సత్తిబాబు ఎంట్రీ

బట్టతలపై వెంట్రుకలు మొలిపిస్తానని..గుండుకు వంద... మందు ఫ్రీ ఎక్కడ గుండు చేయించుకున్న ఓకే బట్టతలపై వెంట్రుకలు మొలిపిస్తానంటూ ఢిల్లీకి చెందిన వకీల్ అనే వ్యక్తి ఎం ఎస్లో ప్రకటన చేశాడు.. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



హైదరాబాద్ పాతబస్తీలోని తన ఫ్రెండ్ షాపుకు రావాలని చెప్పాడు. వకీల్ ఒక్కొక్కరి దగ్గర రూ. 100 తీసుకుని గుండు కొట్టి, కెమికల్స్ రాసి పంపించాడు. గుండు ఆరిపోకుండా ఉంచాలని షరతు కూడా పెట్టి వెళ్లిపోయాడు. కొంతమందికి రియాక్షన్ అయి బొబ్బలు వచ్చాయి. బట్టతల ఏమో కాని ఉన్న వెంట్రుకలూ పోయాయని వందలాది మంది యువకులు లబోదిబోమంటున్నారు.. వజీర్ ముందుగా బాధితులకు గుండుగీసి ఏదో మందును పూస్తున్నాడు. మందుకు డబ్బులు తీసుకోవడం లేదు. గుండు గీసినందుకు రూ.వంద వసూలు చేస్తున్నాడు. గుండు బయట గీయించుకుని వస్తే ఉచితంగానే మందు రాస్తానని ఆఫర్ ఇస్తున్నాడు. బట్టతలకు ఉచితంగా మందు ఇస్తుండడంతో నగరం నలుమూలల నుంచి జనం రావడం మొదలైంది. దీంతో ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ కూడా అవుతోంది.కాగా, కారణాలు తెలియవు కాని రెండు రోజులుగా వజీర్ కనిపించడం లేదు. తన స్వస్థలానికి వెళ్లిపోయాడని దుకాణంలో పనిచేస్తున్న సిబ్బంది చెబుతున్నారు. ప్రస్తుతం కస్టమర్లు అంతంత మాత్రంగానే వస్తున్నారు. వచ్చే ఒకరిద్దరికి సిబ్బందే మందు రాస్తున్నారు. మందు ఫార్ములా తమకు తెలియదంటున్నారు. అయితే, ఈ మందు వల్ల జుట్టు వచ్చిందని చెప్పిన వాళ్లు ఎవరూ లేరు. మందు శాస్త్రీయతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, బిగ్‌బాస్ హెయిర్ సెలూన్ పై తమకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని, ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్ తెలిపారు..

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులపంపిణీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీఎం ఆర్ఎఫ్ చెక్కులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఆదేశాల మేరకు ,టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి , ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఆధ్వర్యంలో నేడు చిన్న కోర్పుల్ గ్రామంలో సిఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అంద చేశారు చీర బోయిన ఇస్తారి 21 000 వేలు బానోతు లలిత 16000 వేలు బానోతు స్రవంతి 9000 వేలు పాల్తే సురేష్ 60,000 వేల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, గంగపురి చంద్రమౌళి, కున్సోత్ శ్రీనివాస్, కొయ్యడ ఐలయ్య ,పులి రాజు, పులి శ్రీనివాస్, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సారయ్య , ఆత్మకూరి శ్రీనివాస్, పడాల రాజకుమార్, కొయ్యడ రాజకుమార్ , పడాల చినరాజు, కాసాని అశోక్ , భానోత్ మోహన్, గుగులోతు శ్రీనివాస్, పులి రంజిత్, బొడ్డుపల్లి యాకయ్య , అన్నబోయిన పెద్దరాజు, తొగరు రాజు, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నరూ చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి, నెక్కొండ మండల టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డికి ,మరియు మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కు, కృతజ్ఞతలు తెలిపారు

## మానసిక బలమే ఎదుగుదలకు తొలిమెట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

# భధిర విద్యార్థులను అభినందించిన మంత్రి

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 8 కొండమల్లేపల్లి.




కొండమల్లేపల్లి మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ భధిర విద్యార్థులు గత నెల 28న కేరళలోని త్రివేంద్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మూగ, చవిటి విద్యార్థులకు జాతీయస్థాయిలో కేరళలో నిర్వహించిన పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున కొండమల్లేపల్లి మండలంలోని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల తరఫున కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు. జావలిన్ త్రో ,100 మీటర్ల పరుగు పందెం ,లాంగ్ పుట్ షార్ట్ పుట్ వంటి క్రీడలలో ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుపొందారు. అక్కడి కలెక్టర్ విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తరపున బహుమతులు తెచ్చిన విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చెవిటి మూగ విద్యార్థుల అయినప్పటికీ చక్కటి ప్రతిభ కనబరిచి అవార్డులు తేవడం అభినందనీయమన్నారు .గెలుపుకు అంగవైకల్యం అడ్డు రాదని బుద్ధి బలమే గొప్పదని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా 20వేల రూపాయలను ఈ సందర్భంగా అందజేశారు. తాను ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా సూచించారు. పాఠశాల నిర్వాహకుడు దార్ల భాస్కర్ మాట్లాడుతూ మా విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలలో, ఆటపాటలలో శిక్షణనిస్తూ తమదైన శైలిలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# హాలియా ఎంపీడీవో కార్యాలయం లో పోషణ పక్షం కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా :ఏప్రిల్:08




హాలియా ఎంపీడీవో కార్యాలయం లో పోషణ పక్షం కార్యక్రమం సందర్భంగా మండల కన్వర్జేన్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సిడిపిఓ ఉదయశ్రీ పోషణ పక్షం షెడ్యూల్ వివరించారు ఏప్రిల్ 8వ తారీకు నుండి 22 తారీకు వరకు అన్ని గ్రామాలలో అన్ని అంగన్వాడీ కేంద్రంలో లైన్ డిపార్ట్మెంట్స్ అందరూ కలిసి పోషణ లోపం నివారించడం కోసం కృషి చేయాలి అని పరిశుభ్రమైన త్రాగునీరు, అందించాలని చెప్పడం జరిగింది . బిడ్డ యొక్క మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత , ఎస్ ఎస్ పి అమలు ద్వారా పోషకాహార లోపం నివారణ పిల్లల్లో ఊబకాయాన్ని పరిష్కరించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు యుక్త వయసు బాలికల రక్తహీనత గురించి వివరించారు. పక్షం రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల షెడ్యూల్ తెలియచేశారు.అందరికీ షెడ్యూల్ కు సంబంధించిన కాఫీలు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీడీవోసుజాత , మున్సిపల్ కమిషనర్ దుర్గా రెడ్డి , ఎంఈఓ కృష్ణమూర్తి , మెడికల్ ఆఫీసర్, రామకృష్ణ ఏపీఎం కళావతి , పీహెచ్ఎన్ లూర్దు మేరి ,సిడిపిఓ సూపర్వైజర్ ఎస్ సరిత ,కే రమాదేవి, పాల్గొనడం జరిగింది.......

# ఉమ్మడి మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మరియు నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. మల్కాపురం లోని ఆందోళ్ మైసమ్మ దేవాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు.గాజుల శ్రీరామ్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు.కొమ్ము ప్రకాష్ విచ్చేశారు.ఇరువురి అధ్యక్షతన చౌటుప్పల్ మరియు నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాసా చారి( శ్రీరామ్ఆర్ట్స్) ఉపాధ్యక్షులుగా పోతులూరా చారి.ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేశం. కోశాధికారిగా గుర్రం సంతోష్ కుమార్.సహాయ కార్యదర్శి గా.కుక్కల వెంకటేశం.ప్రచార కార్యదర్శి గా మందుగుల శ్రీనివాస్ సభ్యులుగా మంచాల శ్రీనివాస్.జోర్కచక్రపాణి.దోర్నాల ప్రకాష్ జిల్లా రాము భగవంత రెడ్డి కిషోర్ వంశీరామ్ నాగరాజు ను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 8)

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం పాపన్నపేట మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. దౌలాపూర్ కు చెందిన రాజా శ్రీధర్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుమారుడు రాజా శ్రీకాంత్ రెడ్డిని, అనంతరం కుర్తివాడ లో పితృ వియోగం కలిగిన కుర్తివాడ పట్లోళ్ల నాగరాజు, వడ్డేపల్లి సంజీవరెడ్డి కుటుంబాలను, అదేవిధంగా లక్ష్మీ నగర్ లో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు శ్రీకాంతప్ప, మల్లప్ప, జంగం సతీష్, ఆకుల శ్రీనివాస్, పార్శ్వ నర్సింలు గుప్త, ఏగొండ, శ్రీధర్,రాజేందర్, బల్వంతరావు,నరేష్, గౌస్ పాష, మిన్ పూర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ ఏప్రిల్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామం మదిరె గోలిగూడెం కి చెందిన కంచి మల్లయ్య మంగళవారం రోజున మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి 10000 రూపాయలను గొలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు 5వేల రూపాయలు, పైల్ల శేఖర్ రెడ్డి 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, కాసర్ల నరసింహారెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, పడమటి వెంకట్ రెడ్డి,పర్వతం రాజు, బుగ్గ మల్లయ్య, కల్లెం జంగారెడ్డి, బుగ్గ శ్రీనివాస్ బుగ్గ ఉప్పలయ్య, బుగ్గ రవి, దొడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి శ్రీహిత పుట్టినరోజు వేడుకలు

చిన్ననాటి బాల్య మిత్రుడు మంగలి సత్యనారాయణ కూతురు జన్మదిన వేడుకలలో 2002-03 పదవ తరగతి బాల్య మిత్రులు పాల్గొన్నారు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం మరికల్ గ్రామానికి చెందిన మంగలి శిరీష సత్యనారాయణ దంపతుల ఏకైక పుత్రిక చిన్నారి శ్రీహిత జన్మదిన వేడుకలలో సత్యనారాయణ బాల్యమిత్రులు పదవ తరగతి 2002-03 బ్యాచ్ కి సంబంధించిన పూర్వపు స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాల్యమిత్రులు రాజేశ్వర్,సత్తయ్య,మల్లేష్ ఘంటసాల పెంటయ్య మాట్లాడుతూ బాల్యమిత్రుడు సత్యనారాయణ శిరీష దంపతుల ఏకైక పత్రిక చిన్నారి శ్రీహిత జన్మదిన వేడుకలు స్నేహితుల సమక్షంలో,బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.చిన్నారి శ్రీహిత తల్లిదండ్రుల సమక్షంలో జీవించి భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని మనస్ఫూర్తిగా ఆసిస్సులు అందించారు.అదేవిధంగా అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బల్యమిత్రులు నరేందర్, రాఘవేందర్,రాములు,శ్రీనివాస్, చంద్రయ్య,శ్రీనివాస్,చెన్నయ్య,గోపి, చెన్నయ్య,సత్య కుమార్ తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ ఉద్యోగులను తొలగించాలి

– గత ప్రభుత్వంలో ఉన్నటువంటి ఉద్యోగులు టైం ప్రకారం పని చేయడం లేదు– అందుకే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు– గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట్ గ్రామం ఏ రాజేందర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)–

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో ప్రతి గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ సరిగా ప్రతి గ్రామంలో రావడం లేదు మిషన్ భగీరథ ఉద్యోగస్తులు గత ప్రభుత్వంలో ఉన్న అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని ప్రతి గ్రామంలో చర్చ జరుగుతా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధలం చేయడం కోసం వేసవికాలంలో వాటర్ సమస్యను తీవ్రతం చేసే విధంగా అధికారులు పని చేస్తా ఉన్నారు సక్రమంగా విధులు నిర్వహించలేని మిషన్ భగీరథ అధికారులు తొలగించి నూతన అధికారులను ఉద్యోగస్తులను నియమించే విధంగా ఆలోచన చేయాలి అని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తా ఉన్నాముఏ రాజేందర్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్లు ఏ రాజేందర్ అమీర్పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



# లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-దాదా' హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్రప్రదర్శన

ప్రజాగొంతుక న్యూస్/సిద్దిపేట:

సిద్దిపేట జిల్లా మండల కేంద్రములోని ఎన్సాన్‌పల్లి గ్రామంలో లక్ష్మీ సీడ్స్ వారి 'లక్ష్మీ-దాదా' హైబ్రిడ్ మొక్కజొన్న క్షేత్రప్రదర్శన గ్రామానికి చెందిన రైతు అక్కారం స్వామి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు.లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి, రైతులకు అందచేసినటువంటి లక్ష్మీ-దాదా అనే సంకరజాతి మొక్కజొన్న విత్తనాణ్ణి రైతు తన 5 ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది.ఈ మొక్కజొన్న విత్తనాల గురించి కంపనీ మేనేజర్ గంగా రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ-దాదా విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ రకంలో ప్రతీ మొక్కజొన్న కండెకి 16 నుండి 18 వరుసలు కలిగిఉండి,అధిక బరువుతో కూడిన మంచి ముదురు నారింజ రంగు గింజలు,అధిక రోగనిరోధక శక్తి వుండడం వలన రైతులకు పురుగుమందు పిచికారీ ఖర్చు చాలా తక్కువ తద్వార అధిక దిగుబడి మంచి మార్కెట్ ధర ఇలాంటివిశిష్ట లక్షణాలను వివరించారు.ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో కంపని దేశియ ప్రతినిధి క్రిషన్‌కుమార్ చౌదరి,సిద్దిపేట,దుబ్బాక మరియు చిన్నకోడూరు మార్కెట్లకు చెందిన విత్తన డీలర్లు,చుట్టు పక్కల 4 గ్రామాల నుండి 200 మందికి పైగా రైతులు హాజరుకావడం జరిగింది.



# గరుడపురాణం ప్రకారం మరణాన్ని ముందే గుర్తించ వచ్చా

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




6 నెలల ముందు నుంచే ఈ సంకేతాలు కనిపిస్తాయట గరుడపురాణం ప్రకారం మరణాన్ని ముందే గుర్తించ వచ్చా.. 6 నెలల ముందు నుంచే ఈ సంకేతాలు కనిపిస్తాయట.ప్రస్తుతం నడుస్తోంది కలియుగం.. మానవ జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో ఎవరీ తెలియదు. మరణానికి వయసుతో సంబంధం లేదు. ఎప్పుడు ఎలా మరణిస్తారో ఎవరకీ తెలియదు. అప్పటి వరకూ నవ్వుతూ మన మధ్య ఉన్న వ్యక్తి హటాత్తుగా మరణించవచ్చు. అయితే గరుడ పురాణం ప్రకారం ఒక వ్యక్తికి తన మరణానికి సంబంధించిన కొన్ని సంకేతాలు ఆరు నెలల ముందు నుంచి తెలుస్తాయట. ఈ సంకేతాల వలన తన మరణ సమయం దగ్గర పడ్డదని గ్రహించాలని పేర్కొంది.హిందూ మతంలో మొత్తం 18 పురాణాలున్నాయి. వీటిలో ఒకటి గరుడ పురాణం. ఈ పురాణం ఒక వ్యక్తి చేసే కర్మలను.. వాటి ఆధారంగా అతను పొందే మంచి, చెడు ఫలితాలను గురించి చెబుతుంది. ఈ పురాణానికి అధిదేవత శ్రీ మహా విష్ణువు. అందువల్ల ఈ పురాణాన్ని వైష్ణవ పురాణం అని కూడా అంటారు. ఒక వ్యక్తి తన జీవితంలో తాను చేసిన కర్మలకు తగిన ఫలితాన్ని ఖచ్చితంగా పొందుతాడు. మనిషి చనిపోయిన తర్వాత కూడా తన కర్మల ఫలితాన్ని అనుభవించాల్సి ఉంటుందని పేర్కొంది. గరుడ పురాణంలో కూడా ఇలాంటి కొన్ని విషయాలు ప్రస్తావించబడ్డాయి. దీని కారణంగా ఒక వ్యక్తి తన మరణం గురించి ముందస్తు సూచన పొందుతాడు. ఆ సంకేతాలతో మనిషి తన మరణం దగ్గర పడిందని ముందుగానే గ్రహించడం మొదలు పెట్టాలట.మరణించిన మనిషి ఆత్మ 13 రోజులు ఇంట్లోనే ఉంటుందని నమ్ముతారు. అందుకే మరణించిన ఇంట్లో.. 13 రోజులు గరుడ పురాణం పారాయణం చేస్తారు. మరోవైపు గరుడ పురాణం ప్రకారం ఆ వ్యక్తికి తన మరణం గురించి ఇప్పటికే తెలుసు. గరుడ పురాణం ప్రకారం ఏ వ్యక్తి అయినా తన మరణాన్ని 6 నెలల ముందుగానే ఊహించగలడు.మరణం సమీపించిందనే లక్షణాలు వ్యక్తులకు కనిపిస్తాయి. ఒక వ్యక్తి మరణానికి ముందు సంకేతాలను పొందుతాడు. అందువల్ల రానున్న తన మరణాన్ని 6 నెలల ముందుగానే అంచనా వేయవచ్చు.మరణానికి ముందు ఈ 7 సంకేతాలు కనిపిస్తాయి.ఒక వ్యక్తి తన ముక్కు ముందు భాగాన్ని చూడలేడు. ఇది ఎవరికైనా జరిగితే. ఆ వ్యక్తి మరణం దగ్గరలో ఉందని అర్థం చేసుకోవాలట.గరుడ పురాణం ప్రకారం దీపం ఆరిన తర్వాత ఒక వ్యక్తి దాని సువాసనను పీల్చలేకపోతే., అతని మరణం దగ్గరలో ఉందని అర్థం చేసుకోవాలి.ఒక వ్యక్తి తన రెండు చెవులను వేళ్ళతో మూసుకున్న తర్వాత కూడా తన చెవుల్లో ఎటువంటి శబ్దం వినలేకపోతే.. ఆ వ్యక్తి త్వరలోనే చనిపోతాడని నమ్మకం.ఒక వ్యక్తి తన నీడను నూనెలో లేదా నీటిలో చూడలేడు. అప్పుడు ఆ వ్యక్తి నెలలోపు చనిపోతాడని నమ్ముతారు.మీరు ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వెంటనే కుక్క మిమ్మల్ని వెంబడించడం ప్రారంభించి.. ఇది నాలుగు రోజులకు పైగా కొనసాగితే%ా%మరణం మీకు దగ్గరగా ఉందని అర్థం చేసుకోండి.గరుడ పురాణం ప్రకారం ఒక వ్యక్తి మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు, అతను యమదూతలను చూడటం ప్రారంభిస్తాడు.మరణం సమీపిస్తున్న కొద్దీ చేతులపై ఉన్న రేఖలు మసకబారుతాయి లేదా కొన్నిసార్లు పూర్తిగా అదృశ్యమవుతాయి.హిందూ మత గ్రంథాల ప్రకారం, ఒక వ్యక్తి మరణానికి ముందు అనేక రకాల సంకేతాలను పొందుతాడు. గరుడ పురాణంలో కూడా ఒక వ్యక్తి మరణానికి కొంత సమయం ముందు తన మరణాన్ని అంచనా వేయగల కొన్ని సంకేతాలను చూస్తాడని ప్రస్తావించబడింది

## వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేసిన యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:



వేసవిలో మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు దాహంతో ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో మానవతా దృక్పథంతో,సేవా గుణంతో అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలని తన సొంత ఖర్చులతో గ్రామ యువనాయకుడు ఆవుల ప్రశాంత్ రెడ్డి పెంబర్తి హైవే రోడ్డుపై చలివేంద్రం ఏర్పాటు చేసి తన ఉదారత ను చాటుకున్నారు.ఈ మంచి కార్యక్రమం నిర్వహించిన ఆవుల ప్రశాంత్ రెడ్డి కి ఆవుల ప్రశాంత్ రెడ్డి టీం తరపున ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.మున్ముందు ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని టీమ్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో రేపాల కోటేశ్వర్ రావు,గురిజాల కొండల్ రెడ్డి ,బాల్దే మహేష్ ,మేకల గిరి,గండి కోట మధు,బాల్దే కుమార్,బాల్దె అశోక్,అంబాల సతీష్,ఎదు కళ్యాణ్,విఘ్నేష్,వంచ భాస్కర్ రెడ్డి,ఎడ్ల నరేష్ రెడ్డి,ఇట్టబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆద్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూబీ యూత్ కాంగ్రెస్ కార్యాలయం ఏర్పరచిన బుడిగె శ్రీకాంత్ ను మరియు మండల కమిటీని అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఒక కుడి భుజం లాంటిదని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకం అని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా, యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ, జిల్లా కమిటీ బాధ్యులు మరియు నియోజకవర్గ కమిటీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేకం

మెట్రో న్యూస్, (ఏప్రిల్ 8)సూర్యాపేట:

శ్రీ సీతారామచంద్ర స్వామి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మండపం వద్ద శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేకం మహోత్సవాన్ని వేద పండితులు మంత్రమూర్తి ఆదిత్య మూర్తి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టాభిషేకాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ ఉత్సవ అధ్యక్షులు మీలా మహదేవ్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహార వితరణ చేశారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, కాసం జగన్, వీర్లపాటి రమేష్, పోతుగంటి మనోహర్, మహంకాళి రమేష్, మురారిశెట్టి శ్రీధర్, గుడిపాటి సురేష్, అనిల్, ఉదయ్, గుడిపాటి రమేష్,బూర్ల మధు, రామినేని శ్రీనివాస్, యామా రవి, వందనపు రాజారావు, ఏకాంబరం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మున్సిపల్ కమిషనర్ బి, శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 8)సూర్యాపేట:



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి,శ్రీనివాస్, అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాయిని గూడెం 11వ వార్డు లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలి అని సెంటర్ నిర్వాహకులకు ఆదేశించారు.ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2320, సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర పొందాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు.వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఇవో స్వాతి, టీఎంసీ శ్వేత, సి ఓ సువర్ణ, ఐకెపి సెంటర్ ఒకటో కేంద్రం నిర్వాహకులు ఎలుగూరి వినోద, నామ శిరీష, కె, సునీత, కె, రేణుక, ఐకెపి సెంటర్ రెండో కేంద్రం నిర్వాహకులు డి, గౌతమి, ఆర్, ధనలక్ష్మి, కె, మంగమ్మ, ఎం,సైదమ్మ, ఎస్, కె ఫణిమా,11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లగిరి వెంకటేశం గౌడ్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, నంద్యాల ప్రతాప్ రెడ్డి, తంగేళ్ళ రవికాంత్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, ఎల్లగిరి వీరయ్య గౌడ్, యలగబోయిన మధు యాదవ్, జంగిలి సైదులు, ఏండ్ల ఉపేందర్,మేకనబోయిన శేఖర్,మందాడి రాంరెడ్డి, నారాయణ వీరారెడ్డి, గోపిరెడ్డి దామోదర్ రెడ్డి, గోపిరెడ్డి ఉపేందర్ రెడ్డి, మాలి నాగార్జున రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు మద్దతు ధర పొందాలి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 8)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని 3వ వార్డ్ బీబీగూడెంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారి అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవికుమార్, ఏఈఓ శైలజ రెడ్డి, సిఓ ఉమా, అధ్యక్షురాలు ధరవత్ శాంతి, కార్యదర్శి విజయ, కోశాధికారి దుర్గాభవాని, విష్ణువర్ధన్ కుమార్, లక్ష్మయ్య, హరిప్రసాద్, బిక్షం, కుమారస్వామి, నగేష్, మంగా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి వారి రథోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటన్యూస్

శ్రీ కళ్యాణ రామయ్య వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు హెూమము దిష్టికుంభం రథోత్సవం చిడతల కోలాటం జరపబడ్డాయని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. స్వామివారి రథోత్సవం పూలతో గొప్పగా చూడముచ్చటగా అలంకరించారు రథోత్సవం ప్రధాన వీధుల గుండా స్వామి వారి పాటలతో ఆటలతో మహిళల కోలాటాలు నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి స్వామివారిని మహిళలు నివాళులతో ఘనస్వాగతం పలికారు. గ్రామం మొత్తం భక్తిమయంలో మునిగిపోయింది రథోత్సవం లో గ్రామ ప్రజలు తండోపతండాలుగా పాల్గొన్నారు స్వామివారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు. అదేవిధంగా ఉదయం 10 గంటలకు స్వామివారి చక్రస్నానం వసంతోత్సవములు అనంతరం స్వామివారి మహా నివేదన హారతి మంత్రపుష్పం ఆశీర్వచనం శ్రీ స్వామి వారి తీర్థప్రసాద వినియోగం జరుపబడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు సురుగు శ్రీనివాస్ గౌడ్ జక్కయ్యదిరెడ్డి గౌరవ సలహాదారులు రాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్తా ఉపాధ్యక్షులు బొమ్మ రాములు ప్రధాన కార్యదర్శి డబ్బికార్ జ్ఞానేశ్వర్ సహాయ కార్యదర్శి వినుకొండ ఉపేంద్ర చారి కోశాధికారి దోనూరు వెంకట్రామిరెడ్డి సహాయ కోశాధికారి చక్క రంగారెడ్డి కార్యవర్గ నిర్వహణ అధికారి జరుగు సాయికుమార్ యాదవ్ సంస్కృతి కార్యదర్శి డబ్బింగ్ కార్ శ్రీకాంత్ బొమ్మ తిరుమలేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు బుడిగే మల్లేష్ గౌడ్ శ్రీనివాస్ అధ్యక్షులు సుర్కంటి అనుప రెడ్డి ఉపాధ్యక్షులు రావల శ్రీశైలం బొమ్మ లింగస్వామి ప్రధాన కార్యదర్శి వరకాంతం పద్మా రెడ్డి నవీన్ రెడ్డి సహాయ కార్యదర్శి అత్తాపురం రాజిరెడ్డి రాచకొండ అజయ్ కుమార్ చారి కోశాధికారి సోమ శ్రీను బాల భక్త సమాజం గౌరవ అధ్యక్షులు ఓరుగంటి ధనరాజ్ గౌడ్ గౌరవ సలహాదారులు వినుకొండ నరసింహ చారి అధ్యక్షులు పులిగిల్ల బాబు చారి ఉపాధ్యక్షులు సిలువేరు సురేష్ ప్రధాన కార్యదర్శి సిలువేరు అరుణ్ కుమార్ సహాయ కార్యదర్శి భూసిరెడ్డి మధుసూదన్ రెడ్డి కోశాధికారి కోయిగూర సాయిచరణ్ గౌడ్ సహాయ కోశాధికారి కొండ శివ సాయి గౌడ్ ప్రచార కార్యదర్శి ఆదిమూలం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు





## చిన్న షెటర్స్ వారసంత వేలం పాట

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దుకాణ సముదాయాల వారసంత వేలం నిర్వహించినట్లు తహసిల్దార్ స్పెషల్ ఆఫీసర్ బషీరుద్దీన్ తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధర బేలం పాడడంతో గతంలో ఉన్న వారికే షట్టర్లు కేటాయించినట్లు తెలిపారు వారసంత వేలం పాటను కోడూరి సాయి 78,865 అధిక ధరను వేలంపాడడంతో గ్రామపంచాయతీ తై బజార్ సాయి దక్కించుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ బేరి కిరణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి గ్రామ పెద్దలు టెండర్దారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# పురుగు మందు పిచికారి చేసి సమయములో పీపీఈ దుస్తులు వాడాలి

ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్




కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ బీసీఐ ప్రాజెక్టు వారు నిషేధించిన పురుగు మందులు వాడకూడదని, పురుగు మందులు పిచికారి చేసే సమయంలో ప్రత్యేక రక్షణ దుస్తులు( పి పి ఈ) ధరించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ( డబ్ల్యూహెచ్ఓ) నిషేధించిన పురుగు మందులను వాడకూడదని రైతులకు తెలియజేశారు అత్యంత ప్రమాదకరమైన క్రియాశీల రసాయన సమ్మేళనాలు కలిగిన పురుగుమందుల వలన పర్యావరణానికి, నష్టం కలుగుతుందని కాబట్టి వాటిని వాడకూడదని తెలియజేశారు రెండు రకాల పురుగు మందులను కలిపి వాడకూడదనివాటికి బదులుగా కాంబినేషన్ పురుగు మందులు వాడుకోవాలని సూచించారు రైతులు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తప్పకుండా ప్రత్యేక రక్షణ దుస్తులు ( పి పి ఈ) ధరించాలని చెప్పారు రక్షణ దుస్తులు ధరించకపోతే పురుగుమందు పిచికారి సమయంలో పురుగు మందులు రైతుపై పడి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని డెమో ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలోబీసీఐ ఫీల్డ్ ఆఫీసర్స్ హరీష్, ప్రవీణ్, మహేందర్,అజయ్ మరియు వెన్నంపల్లి గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 8)సూర్యాపేట:



రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ నాయకులు అనంతుల కృపాకర్, 18వ వార్డు మాజీ కౌన్సిలర్ మాలోతు కమల చంద్రు నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 18వ వార్డులో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు రైతు తన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు.రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి జిఎం మిశ్రా, మకట్ లాలు, మెప్మా టిఎంసి (టౌన్ మిషన్ కోఆర్డినేటర్) శ్వేత, సీఈఓ చిట్టిపోలు సువర్ణ, అధ్యక్షులు ఎల్, కవిత, కార్యదర్శి నిర్మల, కోశాధికారి రాజేశ్వరి, ఆర్ పి డి, నాగమణి, ట్యాబు ఆపరేటర్ వి, రంజిత్, భిక్షం నాయక్, మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ఆర్ చొరవతో.... మొహబ్బత్ నగర్ కీ మహర్దశ

గ్రామానికి ఐదు లక్షలు మంజూరు చేయించిన కేఎల్ఆర్ ఎస్సీ బస్తిలో సిసి రోడ్ల ప్రారంభం గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మహబత్ నగర్ గ్రామానికి సీసీ రోడ్డు లేకపోవడంతో... కె.ఎల్.ఆర్ ని సంప్రదించగా... తక్షణమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఎస్సీ బస్తిలో ఉన్నటువంటి సమస్యలకి మోక్షం కలిగినట్లే... నేడు సిసి రోడ్లు శుభ్రం చేయడం జరిగింది అలాగే కె ఎల్ ఆర్ ఆదేశాల మేరకు మొహబత్ నగర్ గ్రామానికి చెందిన నాగయన్ యాదికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని గ్రామ శాఖ అధ్యక్షులు శివ యాదవ్. ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు చెక్రియా నాయక్, సీనియర్ నాయకులు ఏముల నాయక్, పాప నాయక్ సీనియర్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# విద్యుత్ తీగ తెగి పూరీలు దగ్ధం

ప్రజా గొంతుక ఏప్రిల్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో రామచంద్రపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.భారీ ఈదురు గాలికి షార్ట్ సర్క్యూట్ వల్ల డాల్డా అరుణమ్మ.పూరీలు దగ్ధం.సుమారు ఐదు లక్షల వరకు నగదు కాలిపోయిందని ఇంట్లో ఎవరు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది.

# సింహాచలం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 08 (ప్రజాగొంతుక) : ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ లో హొంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్న సింహాచలం మృతి పట్ల ఎమ్మెల్యే గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ వలన అక్కడే విధులు నిర్వహిస్తున్న హొంగార్డ్ సింహాచలం గారు మృతి చెందడం చాలా బాధకరమైన విషయం అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి మనసారా ప్రార్థిస్తున్నాము అని , వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున సహాయం అందేలా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేండేర్,రాజవర్ధన్ లు కూడా త్వరగా కోలుకోవాలని కోరుకుంటునాని %ూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు



# కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు,జిల్లా మాజీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి అన్నారు.బీజేపీ జనగామ రూరల్ మండల క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం స్థానిక గాయత్రి గార్డెన్ లో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరుట్ల దశమంత్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఎన్నికలపరంగా సంస్థగతంగా బీజేపీ అభివృద్ధి,భారత రాజకీయాల్లో బీజేపీ తీసుకొచ్చిన పరివర్తన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీనేతృత్వంలో గత 10 సంవత్సరాలలో వికసిత భారత్ దిశగా ప్రయాణం తదితర అంశాలపై వివరించారు.ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి నామాల మహేందర్ గౌడ్,మరపాక అనిల్,మహిపాల్,నవీన్,నటరాజ్,కీర్తి వెంకటేష్,కిరణ్,క్రియాశీల సభ్యులు సిద్దులు,మహేష్,అనిల్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రంగారెడ్డి అర్బన్‌లో పాగా వేస్తాం: రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 08 (ప్రజాగొంతుక) : రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించడమే కాక భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాలు తెలిసిన విజన్ ఉన్న నాయకుడు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి అని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. ఎల్బీనగర్ వనస్థలిపురం %వీ.జు% గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వానిపల్లి శ్రీనివాస్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, %ూాంచీ% రెడ్డి , మాజీ ఎమ్మెల్సీలు రామచంద్రరావు , %చీఋూ% ప్రభాకర్, %+ూ% ప్రేమేందర్ రెడ్డి, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రంగారెడ్డి అర్బన్ జిల్లాలో %ూదీ% నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ అత్యంత శక్తివంతమైన పార్టీగా రూపుదిద్దుకోవాలని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీకి విశిష్ట సేవలందిస్తూ అంచలంచలుగా ఎదిగిన నాయకుడని, ప్రజా సమస్యలపై పాలకపక్షాలతో ఎప్పటికప్పుడు ఎనలేని పోరాటం చేసిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రంగారెడ్డి అర్బన్ జిల్లా శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలలో జరగబోయే ఎన్నికలలో ముందంజలో ఉండి నడిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, రాష్ట్ర , జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా యువ మోర్చా ఓబీసి మోర్చా, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 08 (ప్రజాగొంతుక) : నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల మసీద్బండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వారి బృందం కార్పొరేటర్ గారిని శాలువా కప్పి షీల్డ్ బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తన డివిజన్ లోగల సురభి కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి అండ్ శ్రీ రాగం సుజాత నాగేందర్ యాదవ్ గార్ల సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన చదువులు చదవడానికి దోహదపడుతున్నారని చదువు పట్ల తమకున్న అపారమైన ప్రేమ, గౌరవమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య, సదానంద యాదవ్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి, %ూ=ఖ యా% జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, మండల %ూ=ఖ యా% అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, దర్గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు, శేర్లింగంపల్లి కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, కొండాపూర్ పాఠశాల మాజీ హెడ్మాస్టర్ పల్లె అనంతరెడ్డి, యూసుఫ్, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగారెడ్డి, కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలోనే ధాన్యముకు గిట్టుబాటు ధర...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం, వి ఎస్ ఆర్ నగర్, కట్కూరు, గ్రామాల్లో పిఏసిఎస్సి కొనుగోలు సెంటర్ ల నుఎమ్మార్వో ప్రకాష్ రావు, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ప్రారంభించారు, అనంతరం బండానగరం గ్రామంలో బచ్చన్నపేట, ఎమ్మార్వో, ప్రకాష్ రావు, మాట్లాడుతూ రైతులు కొనుగోలు సెంటర్ లో ధాన్యం విక్రయించాలని, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్, 2320 రూపాయలు, మరియు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని, అన్నారు మరియు చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలనే విక్రయించాలని అన్నారు ఈ కార్యక్రమంలోపిఏసిఎస్సి సీఈవో బాలస్వామి, ఆర్ ఐ, వంశీకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, ఆరేళ్ల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇజ్జగిరి రాములు, నిడిగొండ శ్రీనివాస్, జిల్లా సందీప్, చల్లా సురేందర్ రెడ్డి, జంగిలి స్వామి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, హరిబాబు గౌడ్,బోయిని కొండస్వామి, అంబాల ఆగయ్యగౌడ్, మేకల రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కాపాడుకోవడం మన బాధ్యత..

## మూడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వి ఎస్ ఆర్ నగర్, కట్కూర్ ,బండ నాగారం గ్రామాలలోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజ్, ఆరేళ్ల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇజ్జగిరి రాములు, నిడిగొండ శ్రీనివాస్, జిల్లా సందీప్, జంగిలి స్వామి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, హరిబాబు గౌడ్,బోయిని కొండస్వామి, అంబాల ఆగయ్యగౌడ్, మ్యాకాల రమేష్, అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.



